HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

## LESSON 7






*CLICK HERE TO ACTIVATE*

**LESSON**
*PART 1*

# 7. పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు



అందరూ కలసి రారండి
చేయి చేయి కలపండి
పచ్చని మొక్కలు నాటుదాం
ప్రగతికి బాటలు వేద్దాం

కంచెలు బాగా అల్లుదాం
నీళ్లను రోజూ చల్లుదాం
నాటిన మొక్కలు పెంచుదాం
జగతికి మేలు చేద్దాం

చెట్లే మన నేస్తాలు
ప్రాణ వాయువును ఇస్తాయి.
పళ్లను బాగా కాస్తాయి.
నీడకు రమ్మని పిలుస్తాయి.



వన మహోత్సవాలు జరుపుదాం
వన భోజనాలు చేద్దాం
వనాలలో షికారు చేద్దాం
వన సీమలను పెంచుదాం.

వాడవాడలా మొక్కలు నాటుదాం
పచ్చదనంతో నింపుదాం
పుడమి తల్లిని మురిపిద్దాం
హరితాంధ్రను సాధిద్దాం.

# అభ్యాసము

**I. ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ........................... మొక్కలు నాటుదాం.
2. ప్రగతికి ........................... వేద్దాం.
3. ........................... కి మేలు చేద్దాం.
4. వాడవాడలా ........................... నాటుదాం.

**II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఎలాంటి మొక్కలు నాటాలి ?
2. రోజూ ఏమి చల్లాలి ?
3. చెట్లు ఏ వాయువును ఇస్తాయి ?
4. ఏ తల్లిని మురిపించాలి ?

**III. ఇచ్చిన అక్షరాలతో ఖాళీలను నింపండి.**

స్తా, మ్మ, ద్దా, ధ్రా

| | |
|---|---|
| 1. హరితాం........ | 2. నే........లు |
| 3. ర........ని | 4. సాధి........ం |